విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

గురువారం 30, అక్టోబర్ -2025 4 పేజీలు

మర్రిపాడు హైవేపై వరద నీటితో ట్రాఫిక్ అంతరాయం :ఎస్పీ అజిత వేజెండ్ల

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: మర్రిపాడు పరిధిలో హైవే మీదకు నీరురావడంతో, హైవేపై ట్రాఫిక్కు అంతరాయం లేకుండా నిర్విరామ కృషి చేసిన పోలీసు అధికారులను జిల్లా యస్పిడా. అజిత వేజెండ్ల అభినందినందించారు. తుఫాన్ కారణంగా, వెలుగొండ అటవీ ప్రాంతంలో పడిన వర్షం, బ్రాహ్మణపల్లి దగ్గర ఎన్ హెచ్ 565 మీదుగా అర అడుగు ఎత్తుమేరనీరుప్రవహించడంతో, రాకపోకలకు వాహనదారులు ఇబ్బంది పడ్డారు.సమాచారం అందిన వెంటనే, జిల్లా యస్పి ఆదేశాల మేరకు, హుటాహుటిన ఆత్మకూరు సీఐ గంగాధరరావు మర్రిపాడుఎస్ ఐ శ్రీనివాసరావు సిబ్బంది బృందం సంఘటన స్థలానికి చేరుకొని, వెంటనే హైవే మీద వెళ్ళే వాహనాలకు ఇబ్బంది లేకుండా వన్ వే చేసి, దారి మళ్ళించారు. ప్రజలు ఏమాత్రం అపాయంలో పడకూడదన్నదే

2 లో

తుఫాను వరద బాధితులకు అండ

ట్రాక్టర్ పై వెళ్లి వరద బాధితులు పరామర్శించిన కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి

విశాలాంధ్ర-కావలి :కావలి రూరల్ మండలం రుద్రకోట పంచాయతీ పరిధిలోనే గుమ్మడిబొందాల గ్రామంలో తుఫాన్ ప్రభావంతో వాగు కు భారీగా నీరు చేరి గ్రామంలోకి రాకపోకలు నిలిచిపోయాయి. ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి అధికారులు,పార్టీ నాయకులతో కలిసి వాగు వద్దకు చేరుకొని ట్రాక్టర్ నడుపుకుంటూ వాగు దాటి బైకు మీద గ్రామంలోకి చేరుకున్నారు.గ్రామ ప్రజలతో మాట్లాడి ధైర్యం చెప్పారు.వరద బాధితులకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని వాగు వద్ద తగిన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు..కావలి మండల పరిధిలోని ఆనెమడుగు పంచాయతీ ఆకుతోట గిరిజన కాలనీలో ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి ఇరిగేషన్ అధికారులు,పార్టీ నాయకులుతో కలిసి పర్యటించారు.విస్తారంగా వర్షాలు కురవడంతో సమీపంలో ఉన్న మద్దూరుపాడు టిడ్కో నివాసాల్లోకి నీరు చేరి ఆ ప్రాంతాలు ప్రజలు ఇబ్బందులు తెలుసుకున్న ఎమ్మెల్యే.ఆనెమడుగు చెరువు కలుజు మట్టం నీరు వెళ్ళినప్పుడు కొంత నీరు టిడ్కో నివాసాల్లోకి పోతున్న పరిస్థితిని జిల్లా అధికారులకు వివరించిన ఎమ్మెల్యే..ఆనెమడుగు చెరువు ప్రాంతపు రైతులతో మాట్లాడి రైతుల అనుమతి తీసుకొని ఎగువ భాగం నుంచి వచ్చే

2 లో

మొంథా తుఫాన్ నష్టాల అంచనాలను సిద్ధం చేయండి

నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆదేశం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : భారీ వర్షానంతర పరిస్థితుల్లో వివిధ శాఖల అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి ప్రాథమిక నివేదికలు తయారు చేయుటలో శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణం లో వివిధ శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ తుఫాన్ అనంతర పరిస్థితి పై సమీక్షా సమావేశం నిర్వహించారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వర్షాలు తగ్గుముఖంపట్టిన పరిస్థితుల్లో గ్రామాల్లో పారిశుద్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అంటు వ్యాధులు ప్రబలకుండా అన్ని ముందస్తుచర్యలు తీసుకోవాలన్నారుపునరావాసకేంద్రాలలోని వారికి అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. అదేవిధంగా వర్షాలకు నానిన పాఠశాలల ప్రహరీ గోడలు, తదితరాల పరిస్థితులను పరిశీలించాలని విద్యా శాఖ అధికారిని ఆదేశించారు. అలాగే మరో రెండు రోజుల పాటు భారీ వర్షాల ప్రభావిత ప్రాంతాల్లో కూరగాయలు అమ్మకాలను కొనసాగించాలని మార్కెటింగ్ శాఖ అధికారులకు సూచించారు. అలాగే రోడ్లు, కల్వర్టు దెబ్బ తిన్న ప్రాంతాలను గుర్తించి నష్టం అంచనాల నివేదికలు సిద్ధం చేయాలన్నారు. అన్ని శాఖల అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి ప్రాథమిక నివేదికలు తయారు చేయుటలో ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు.ఈ సమావేశం లో డి ఆర్ ఓ విజయ్ కుమార్, డి పి ఓ శ్రీధర్ రెడ్డి, డిటిసి చందర్, డిఈఓ బాలాజీ రావు, జిల్లా వ్యవసాయ అధికారి సత్యవాణి, హార్టికల్చర్ అధికారి సుబ్బారెడ్డి, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, ఆర్ డబ్ల్యూ ఎస్ఎస్ఈలు దేశ్ నాయక్, గంగాధర్, విజయ్ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సర్దార్ పటేల్ జయంతి వేడుకలు నిర్వహిద్దాం : వీసీ అల్లం శ్రీనివాసరావు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:భారత దేశపు ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలను జిల్లాలో ఘనంగా నిర్వహించాలని విక్రమ సింహపురి యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య అల్లం శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.ఈ వేడుకల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. 'మేర యువ భారత్' ఆధ్వర్యంలో బుధవారం నెల్లూరు నగరంలోని కస్తూర్బా కళాక్షేత్రంలోవిలేకరుల సమావేశం నిర్వహించారు.ఈకార్యక్రమానికి వీసీ ఆచార్య అల్లం శ్రీనివాసరావు మాట్లాడుతూ, జాతీయ ఐక్యత కోసం పటేల్ చేసినసేవలనుస్మరించుకున్నారు. నవంబర్ 7వతేదీ కావలిలో పాదయాత్రలు నిర్వహించనున్నట్లు ప్రకటించారు.జిల్లా యువజన అధికారి ఆకుల మహేంద్ర రెడ్డి మాట్లాడుతూ, "ఈ నెల 31వ తేదీ జాతీయ ఐక్యతా దినోత్సవంఉదయం నెల్లూరు వి.ఆర్.సి. సెంటర్ వద్ద నుంచి సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం వరకు పాదయాత్ర నిర్వహించనున్నామన్నారు. ఈ సమావేశంలో జాతీయ సేవా పథకం కో ఆర్డినేటర్ డా. అల్లం ఉదయ్ శంకర్, యన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీస్ డా. వెంకటసుబ్బారెడ్డి, కమ్యూనికేషన్ అధికారి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ కోటి సంతకాల సేకరణకు అనూహ్య స్పందన

విశాలాంధ్ర-మనుబోలు: మనుబోలు మండల కేంద్రంలో నిర్వహించిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి ప్రజల నుండి అనూహ్యస్పందన లభించిందని నెల్లూరు జిల్లా వైసీపీ అధ్యక్షులు,మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి తెలిపారు.కూటమి ప్రభుత్వం ప్రభుత్వ వైద్యశాలను ప్రైవేటీకరించాలని నిర్ణయం తీసుకోవడంతో దానికి వ్యతిరేకంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు కోటి సంతకాల సేకరణ కార్యక్రమం స్థానిక వీరభద్ర స్వామి దేవస్థానం వద్ద బుధవారం ఆయన ప్రారంభించారు. సీఎం చంద్రబాబు తన అనుమాయులకు వైద్య కళాశాలను కట్టబెట్టాలన్న ఆలోచనతో ప్రభుత్వ వైద్య కళాశాలను ప్రైవేటీకరణ చేయడానికి సిద్ధమయ్యాడంటూ దుయ్యబట్టారు. నేడు దేశంలోని ఏ రాష్ట్రం కూడా వైద్య కళాశాల ఏర్పాటు చేయాలంటే అనుమతులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయన్నారు. అటువంటి వైద్య కళాశాలను నాడు ముఖ్యమంత్రిగా ఉన్న జగన్మోహన్ రెడ్డి ప్రతి జిల్లాలో వైద్య కళాశాల ఏర్పాటు చేసే విధంగా అనుమతులు తీసుకొచ్చి, రాష్ట్రంలో 17 వైద్య కళాశాలకు ప్రభుత్వం ద్వారా అందించాలన్న ఉద్దేశంతో కార్యక్రమాన్ని నిర్వహిస్తే నేడు కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయడానికి సిద్ధమవడం దుర్మార్గమైన నిర్ణయం అని విమర్శించారు. నేడు కూటమి ప్రభుత్వం

2 లో

పార్లపల్లిలో ఇల్లు కూలిన బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి

విశాలాంధ్ర-విడవలూరు : మొంథా తుఫాను కారణంగా విడవలూరు మండలం పార్లపల్లి గ్రామంలో ఇల్లు కూలిన బాధితులను బుధవారం కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం బాధ్యతలకు అండగా ఉంటుందని ఆమె తెలిపారు భారీ వర్షాలు కారణంగా లోతట్టు ప్రాంతాల్లో ఉన్న గిరిజనల్ తాళ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేశామని అలాగే మండలంలో ఏడు పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశామని ఆమె తెలిపారు వీరికి అధికారులు గ్రామ నాయకులు దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారని ఆమె తెలిపారు.120 మంది బాధితులకు రాత్రిపూట నిద్రించిన వారికి రూ.3మూడు వేలు 25 కేజీల బియ్యం కేజీ నువ్వేనా వల్ల గడ్డలు ఎర్రగడ్డలో సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో చంద్రశేఖర్ ఎంపీడీవో నగేష్ కుమార్ మండల టీడీపీఇంచార్జ్ అడపాల శ్రీధర్ రెడ్డి,నాయకులు బెజవాడ వంశీకృష్ణ రెడ్డి పార్లపల్లి సర్పంచ్ స్వాతి నాయకులు పాశం శ్రీహరి రెడ్డి మాత్రు శ్రీనివాసులు రెడ్డి చెమకుల శ్రీనివాసులు తాతా బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కాకాణికి కలలో కూడా సోమిరెడ్డే కనిపిస్తున్నాడు

2029లోనూ ఓటమి తప్పదనే భయం ఆయనను వెంటాడుతోంది.

ఆ భయంతోనే కల్లబొల్లి మాటలతో కాలక్షేపం..కారుల్లో షికార్లు చేయడం కాదు.

కాలనీల్లోకి వస్తే, వైసీపీ నేతల ఘన కార్యాలు తెలిసేవి.

మండల టీడీపీ అధ్యక్షులు, పీఏసీఎస్ చైర్మన్ తలచీరు మస్తాన్ బాబు

విశాలాంధ్ర - పొదలకూరు : మండలంలో రోడ్లు వేసినా, కాలువలు పనులు జరిగినా, పల్లెలకు సోమశిల నీళ్లు తెచ్చినా, ఎడమ గట్టు కాలువ ద్వారా ఎత్తిపోతల పథకం వచ్చినా, పొదలకూరు లో ఆస్పత్రులు కట్టినా సోమిరెడ్డి పుణ్యమే...అది ప్రజలకు తెలుసు అని మీడియా సమావేశంలో మండల టిడిపి అధ్యక్షులు తలచీరు మస్తాన్ బాబు అన్నారు. పరామర్శల పేరుతో పర్యటించిన కాకాణి నావూరు పల్లి ఎస్టీలతో రోడ్డుపై మాట్లాడటం కాదు. కారు దిగి కాలనీలోకి వెళ్లుంటే వైసీపీ నేతల ఘనకార్యం తెలిసేది. 2023లో 5 గిరిజనుల ఇళ్లకు సంబంధించిన బిల్లులు చేసుకుని ఈ రోజుకీ నిర్మాణం పూర్తి చేయలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక మేం వారి అక్రమాలను బయటపెడితే అప్పుడొచ్చి సున్నం పూశారు.సీఎస్ఆర్

2 లో

మర్రిపాడు హైవేపై వరద నీటితో ట్రాఫిక్ అంతరాయం :ఎస్పీ అజిత వేజెండ్ల

(మొదటి పేజీ తరువాయి)

మా ప్రధాన ఆలోచన. ప్రత్యామ్నాయ మార్గాలు ఏర్పాటు చేయడమే కాకుండా, రోడ్డు పూర్తిగా నీరు లేకుండా అయ్యే వరకు ట్రాఫిక్ నియంత్రణచేసారు.సురక్షితంగా దారి మళ్లించిన ఆత్మకూరు సీఐగంగాధరరావు,మర్రిపాడు ఎస్ ఐశ్రీనివాసరావు సిబ్బంది, స్థానిక ప్రజలను జిల్లా యస్పి అభినందించారు.

తుఫాను వరద బాధితులకు అండ

(మొదటి పేజీ తరువాయి)

వర్షపు నీటిని మరో ప్రాంతానికి మళ్ళించే ప్రయత్నం చేస్తున్నామన్న ఎమ్మెల్యే...కావలి మండల పరిధిలో మన్నoదిన్ని గిరిజన కాలనీలో అధికారులు,నాయకులతో కలిసి కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి పరిశీలించారు..ప్రాంతాల్లో పరిసర ప్రాంతాలు ముంపుకు గురి కాకుండా చూడాలని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు..మీకు ఏ అవసరం వచ్చిన నేను అండగా ఉంటానని కాలనీలో ప్రజలను ఏదైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్నీ జాగ్రత్తలు తీసుకుంటామని, తుఫాన్ వెళ్లే వరకు ఇక్కడే ఉండాలని వారికి సూచించారు.. కావలి రూరల్ మండలంలో సర్వాయిపాలెం పంచాయతీలో ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పర్యటించారు.బుధవారం అయినా అధికారులు, పార్టీ నాయకులతో కలిసి తాగేటివారి పాలెం,సర్వాయిపాలెం గ్రామాలలో ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకు న్నారు.సర్వాయిపాలెం రాముల వారి దేవాలయంలో భారీగా నీరు చేరడంతో వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం సర్వాయిపాలెం, మాతిని వారిపాలెం మధ్యలో ఉన్న మున్నంగి దీన్నే రోడ్డుపై నీరు పొంగిపొర్లు తూ రాకపోకలకు ఇబ్బంది కలుగుతున్నడంతో అధికారులతో నీటిని కట్టలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు టిడిపి నాయకులు పాల్గొన్నారు..కావలి మున్సిపల్ పరిధిలోని ముద్దురుపాడు లో ఉన్న ఏపీ టిడ్కో ఇళ్లను అధికారులతో కలిసి కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి పరిశీలించారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎవరు అధైర్య పడవద్దని రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు నాయకత్వంలో వరద బాధితుల సహాయం చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.. త్వరలో మద్దూరుపాడు టిడ్కో నివాసాల దగ్గర ఇబ్బందులు లేకుండా పరిష్కరిస్తామని వరద బాధితులకు భరోసా ఇచ్చారు.. మీకు ఏ అవసరం వచ్చినా అధికారులు దగ్గర ఉండి అన్ని వసతులు కల్పిస్తారని అక్కడ ఉంటున్న ప్రజలకు ఎమ్మెల్యే భరోసా కల్పించారు.కావలి నియోజకవర్గం ప్రజలు ఎవ్వరు కూడా భయపడాల్సిన అవసరం లేదని అన్నారు..ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీ కోటి సంతకాల సేకరణకు అనూహ్య స్పందన

(మొదటి పేజీ తరువాయి)

వైద్య కళాశాల ప్రైవేటీకరణ చేస్తే వైద్యం చదువుకోడానికి పేదలకు దూరమవుతుందని కోట్లాది రూపాయలు పెట్టి చదువుకునే స్తోమత లేకపోవడం జరుగుతుందన్నారు. అనంతరం ప్రజల సమస్యలు వ్యతిరేకరణక కోటి సంతకాల కార్యక్రమాన్ని సంతకాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఎంపీపీ వజ్రమ్మ, ఎంపీటీసీ రాజేశ్వరి మండల వైకాపా నాయకులు బొమ్మిరెడ్డి హరిగోపాల్ రెడ్డి, కడివేటి చంద్రశేఖర్ రెడ్డి, దాసరి భాస్కర్ గౌడ్, ఏలూరు భాస్కర్ రెడ్డి, సూరపనేని కిషోర్ నాయుడు, ముంగ రవీందర్ రెడ్డి, కసిరెడ్డి ధనుంజయ రెడ్డి, దువ్వూరు సుధాకర్ రెడ్డి, గుమ్మడి వెంకటసుబ్బయ్య, గుంజి రమేష్, దయాకర్ నవకోటి ,తుపాకుల గిరి, తదితరులు పాల్గొన్నారు.

కాకాణికి కలలో కూడా సోమిరెడ్డే కనిపిస్తున్నాడు

(మొదటి పేజీ తరువాయి)

నిధులతో అదనంగా ప్రతి ఇంటికి మంజూరైన రూ.15 వేలను కూడా గిరిజనులకు తెలియకుండా వైసీపీ నేతలే కొట్టేశారు. వైసీపీ నేతల నిర్వాకంతో ఇటీవల కూటమి ప్రభుత్వం గిరిజనులకు అదనంగా మంజూరు చేసిన నిధులు కూడా వారికి రాని పరిస్థితి.నావూరుపల్లిలో రూ.20 లక్షలతో డ్రైన్లు నిర్మిస్తే, ఈ రోజు చుక్కనీరు ప్రవహించే పరిస్థితి లేదు.తూర్పు నుంచి పడమటకు నీళ్లు ప్రవహించే పరిస్థితి ఉంటే కాలువలను రివర్స్ లో వాలు పెట్టి కట్టి పనికిరాకుండా చేశారు.కారు దిగి ఊళ్లోకి వచ్చి చూస్తే వైసీపీ నాయకుల గొప్పతనం కనిపించేది.ఎస్టీ కాలనీ మధ్యలో కూర్చుని మాట్లాడుకుంటే ఎవరి హయాంలో ఏ పనులు జరిగాయో తెలుస్తుంది.కాకాణి కి కళ్లు మూసినా, తెరిచినా సోమిరెడ్డే కనిపిస్తున్నారు.2024లో 18 వేలకు పైగా ఓట్లతో ఓడిపోయిన తాను. 2029లో మళ్లీ సోమిరెడ్డి చేతిలో 36 వేల ఓట్ల తేడాతో ఓడిపోతానని భయం కాకాణిని వెంటాడుతోంది.ఆ భయంతోనే చెప్పిన అబద్ధం చెప్పకుండా చెబుతున్నాడు. కాకాణి కల్లిబొల్లి మాటలను ఆయన పక్కన, వెనుక ఉండే వారే నమ్మే పరిస్థితి లేదు. పొదలకూరు మండలంలో సోమిరెడ్డి చేసిన ప్రతి అభివృద్ధి పని ప్రజలకు తెలుసు అన్నారు.

సంగం వంటివి లాగేందుకు కృష్ణపట్నం బోట్లు

విశాలాంధ్ర-ముత్తుకూరు :సంగం బ్యారేజీ వద్ద ఇసుకను తరలించే పంటి ఇరుక్కోవడంతో దానిని బ్యారేజీకి తగలకుండా పక్కకు లాగేందుకు కృష్ణపట్నం పోర్టు నుండి రెండు బోట్లు తరలించినట్టు మస్యశాఖ ఏడి చాన్ బాషా, ఎఫ్డిఓ పూజితలు తెలిపారు. తుఫాన్ కారణంగా సంఘం బ్యారేజీ వద్ద ఇసుకను తరలించే పంటి అనగా బోటు బ్యారేజీ వద్ద ఉన్న పాత రోడ్డు వద్ద ఇరుక్కోవడం జరిగింది. దానిని తొలగించకపోతే నేరుగా వెళ్లి గ్యారేజీ గేట్లను ఢీకొనే ప్రమాదం ఉందని భావించిన అధికారులు దానిని పక్కకు లాగే ప్రయత్నాలు చేశారు. అయితే అది భారీగా ఉండడంతో దానిని అక్కడ నుండి తరలించేందుకు కృష్ణపట్నం పోర్టు నుండి ఆదాల నగరకు చెందిన మత్స్యకారుల రెండు బోట్లను పదిమంది మత్స్యకారులను పంటిని లాగేందుకు తరలిస్తున్నామని అధికారులు తెలిపారు. కృష్ణపట్నం పోర్టు ఎస్సై శ్రీనివాసరెడ్డి సహకారంతో దీనిని చేస్తున్నామని వారు తెలిపారు. గురువారం ఉదయం నుండి దానిని పక్కకు లాగేందుకు ప్రయత్నాలు చేస్తామని మత్స్య శాఖఅధికారులు తెలిపారు.

విద్యుత్ శాఖకు కృతజ్ఞతలు

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు మండల కరెంట్ డిపార్ట్మెంట్ గత నాలుగు రోజులుగా తుఫాన్ కారణంగా కురుస్తున్న ఎడతెరిపిలేని వర్షాలకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. ట్రాన్స్ఫార్మర్లకు వైర్లకు అడ్డుగా ఉన్న చెట్లను తొలగించి సమస్య ఉన్న అన్ని ఏరియాలలో ముందస్తు చర్యలు చేపట్టారు. కార్యాలయ సభ్యులకు ధన్యవాదాలు తెలుపుతూ మనుబోలు మండల టీడీపీ నాయకులు బుధవారం ఆయన కార్యాలయానికి వెళ్లి ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చేరెడ్డి పద్మనాభరెడ్డి, మోపూరు ధనుంజయ రెడ్డి, సాని వెంకట రమణయ్య, శివుడు రాజా గౌడ్, నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ చల్లగిరి చిట్టిబాబు పాడి శివయ్య వినోద్ రాయల్ మణి తదితరులు పాల్గొన్నారు.

నావూరు పెద్దవాగును పరిశీలించిన కాకాణి

విశాలాంధ్ర - పొదలకూరు :మండలంలోని నావూరు పెద్దవాగును బుధవారం మాజీ మంత్రి,ఉమ్మడి నెల్లూరు జిల్లా వైసీపీ జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి వైసీపీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొంథా తుఫాన్ నేపథ్యంలో తాను నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తున్నట్లు చెప్పారు. అందులో భాగంగా నేడు నావూరు పెద్దవాగును పరిశీలించినట్లు తెలిపారు. వర్షాకాలం వస్తే నావూరు, చెన్నారెడ్డిపల్లి, బోగసముద్రం, కొండలరాయుడు కండ్రిగ గ్రామాల ప్రజలు బాహ్య ప్రపంచంతో సంబంధాలు కోల్పోతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు బచ్చల సురేష్ కుమార్ రెడ్డి, మందల వెంకటశేషయ్య, రావుల ఇంద్రసేనాగౌడ్, మద్దిరెడ్డి రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

26 వార్డు వైసిపి వార్డు అధ్యక్షుడిగా వడ్లమాని శేఖర్

విశాలాంధ్ర-కందుకూరు:రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు, మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఆదేశాలతో కందుకూరులోని 26వ వార్డు లో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ, కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. 26వ అధ్యక్షులుగా వడ్లమాని శేఖర్ ను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ,రాష్ట్ర బూత్ కమిటీ సభ్యులు గణేశం గంగిరెడ్డి,జిల్లా ఇంటలెక్చువల్ అధ్యక్షులు రావులకొల్లు బ్రహ్మానందం, జిల్లా మున్సిపల్ సెక్రెటరీ నగల్ల నారయ్య, గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు యారమాల నాగభూషణం, తల్లపనేని గోపి,షేక్ రహీం, కానాల శివప్రసాద్, తన్నీరు కుమార్,తన్నీరు ధరణి,జిల్లెళ్ళమూడి కోటేశ్వరరావు,కుంచాల పృథ్వీ,గుర్రం రఫీ తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ హైవే పై వాహనాల తనిఖీ

విశాలాంధ్ర-కావలి :రాత్రి 7 గంటల నుండి ఉదయం 4 గంటల వరకు నేషనల్ హైవే పై వాహనాలను నిలుపుదల చేసి సురక్షితంగా పంపిన నెల్లూరు పోలీసులను జిల్లా యస్.పి. డా. అజిత వేజెండ్ల అభినందినందించారు.తుఫాన్ ప్రభావిత జిల్లాల్లోని జాతీయ రహదారులలో ప్రయాణించే భారీ వాహనాలను, .అక్టోబర్. 28. న రాత్రి 7 గంటల నుండి నిలుపుదల చేయాలని జిల్లా యస్.పి. ఇచ్చిన ఆదేశాల మేరకు, దగదర్తి నుండి కావలి టోల్ ప్లాజా వరకు, వెంకటాచలం, బుచ్చి, డీసీ పల్లి టోల్ ప్లాజా తదితర ప్రదేశాలలో వాహనాలను కావలి, వెంకటాచలం, బుచ్చి, ఆత్మకూరు పోలీసులు నిలుపుదల చేశారు.తుఫాను కారణంగా ఏర్పడిన ప్రతికూల పరిస్థితుల్లో జాతీయ రహదారిపై ప్రయాణిస్తున్న ప్రయాణికుల భద్రతను నిర్ధారించడానికి అత్యవసర చర్యలు తీసుకున్నారు.రాత్రంతా హైవే మీద ఉండి వాహనాలకు ప్రత్యామ్నాయ మార్గాలు చూపించారు. ప్రత్యామ్నాయ మార్గాలు ఏర్పాటు చేయడమే కాకుండా, ట్రాఫిక్ నియంత్రణ చేసారు.వాహనాలను నిలుపుదల చేసిన అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సి హెచ్.సౌజన్య ని, రూరల్ డి ఎస్ పి గట్టమనేని శ్రీనివాసరావు ని, కావలి డి ఎస్ పి శ్రీ శ్రీధర్ ని, కావలి రూరల్, కావలి సర్కిల్, వెంకటాచలం, బుచ్చి, ఆత్మకూరు పోలీస్ అధికారులు మరియు సిబ్బందిని జిల్లా యస్.పి. అభినందించారు.

నేటికీ నీటిలోనే ప్రభుత్వ కార్యాలయాలు

విశాలాంధ్ర-ముత్తుకూరు :తుఫాన్ ప్రారంభమైనటు వంటి గత మూడు రోజులుగా మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు నీటిలోనే ఉన్నాయి. రైతులకు సేవలందించే కృష్ణపట్నం వ్యవసాయ పరపతి సంఘం కార్యాలయం, గోడౌను చుట్టు వర్షపు నీరు చేరింది. అలాగే రైతులకు సేవలందించే మరో కార్యాలయమైన వ్యవసాయ కార్యాలయం చుట్టూ వర్షపు నీరు చేరింది. ఈ కార్యాలయాలకు వెళ్లాలంటే తప్పనిసరిగా మోకాలు లోతు నీళ్లలో వేయాల్సిందే. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రైతులకు సేవలు అందించి పై రెండు కార్యాలయాలకు అవసరమైన టువంటి లెవలింగ్, రోడ్డు వంటివి వేయాలని రైతుల కోరుతున్నారు. అలాగే చెరువు పక్కనే ఉన్నటువంటి ఎస్టీ కాలనీ కూడా కొన్ని ఇల్లు నీటిలోనే ఉన్నాయి.

300 మందికి అన్నదానం చేసిన తలతోటి మస్తాన్

విశాలాంధ్ర - కందుకూరు :తుఫాన్ కారణంగా ఇబ్బందులు పడుతున్న ప్రజలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వారికి అందించే వసతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఇచ్చిన ఆదేశాల మేరకు టిడిపి నాయకులు తల తోటి మస్తాన్ తన సొంత నిధులతో 300 మందికి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మస్తాన్ మాట్లాడుతూ ప్రజల శ్రేయస్సే తన విధిగా భావిస్తూ ఎవరికి ఎటువంటి కష్టం కలగకుండా చూశామన్నారు. ఆపద సమయంలో రాజకీయాలకు తలవంచకుండా నేనున్నానంటూ ప్రజలకు భరోసా కల్పిస్తూ ముందుకు సాగటమే ఎమ్మెల్యే లక్ష్యమన్నారు. పోలీస్, రెవెన్యూ యంత్రాన్ని సైతం అలుపు లేకుండా పరుగులు పెట్టిస్తూ ప్రజల సంరక్షణలో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరు నాగేశ్వర రావు పాత్ర ఎనలేనిదని ఆయన కొనియాడారు.

తుఫాన్‌కు నష్టపోయిన మోడల్ కాలనీ వాసులకు సిపిఐ నేతల పరామర్శ

విశాలాంధ్ర-ఆత్మకూరు: ఆత్మకూర్ పట్టణంలోని ఎస్టీ మోడల్ కాలనీ గిరిజన వాసులను సిపిఐ నాయకులు పరామర్శించారు. ఈ తుఫాన్ రిత్యా నష్ట పోయిన కాలనీవాసులు మాట్లాడుతూ మేము చెరువు పక్కన ఉండటం వలన మా కాలనీ అంతట నీరు చేరి,ఇళ్లల్లోకి నీరు వచ్చాయని,ఈ తుఫాన్ వలన సరిగ్గా తిండి లేక ఆర్థికంగా కూడా చాలా ఇబ్బంది పడ్డామని చెప్తూ ఎన్నో సంవత్సరాల నుండి ఈ ఇబ్బందులను ఎదుర్కొంటున్నా మని, ఎక్కువ వర్షాలు వచ్చాయంటే మా ప్రాణాలను అరిచేతిలో పెట్టుకోవాల్సిన పరిస్థితి వస్తుందని వారు అన్నారు. ఇప్పటివరకు ప్రభుత్వం వారు వచ్చి మాకు ఏ సహాయాన్ని అందించలేదని అన్నారు. పరామర్శకు వచ్చిన సిపిఐ జిల్లా సహాయక కార్యదర్శి యామాల మధు మాట్లాడుతూ మీ ఇబ్బందులను తెలుసుకొనే మేము మీ దగ్గరికి వచ్చామని మీకు ముందు ముందు రోజుల్లో చెరువు పక్కన ఉన్నటువంటి మీ కాలనీ కి తుఫాన్ల రిత్యా కాలనీలోకి ఎక్కువ నీరు రాకుండా , ఆర్థికంగా నష్టం వాటిల్లకుండా ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మీ సమస్యను పరిష్కరిస్తానని అయన అన్నారు. ఈ తుఫాను వలన ప్రభుత్వం ఇస్తున్నటువంటి ఆర్థిక సహాయం మరియు వంట సామాగ్రిని మీ కాలనీవాసులందరికీ అందేలా ఏర్పాట్లు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి యామాల మధు, సిఐటియు టౌన్ కార్యదర్శి జంగం నాగరాజు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఇండ్లకొండమ్మ, సిఐటియు నాయకులు బెల్లంకొండ హాజరత్తయ్య, మాలకొండయ్య, కొండయ్య,రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

సంయుక్త సేవా సంస్థ పేదలకు అన్నదానం

విశాలాంధ్ర-కావలి : నెల్లూరు పట్టణ నివాసులు, సంయుక్త సేవా సంస్థ సభ్యులైనటువంటి కే.శ్రీనివాసరావు, వారి కుమారుడు కె. సాయి చైతన్యల సహకారంతో సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు, తుఫాన్ నగర్లోని పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు, సంస్థ సభ్యులు, విశ్వోదయ ఇంజనీరింగ్ కళాశాల లెక్చరర్ పి వెంకట సాయి తేజ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ కీ శే ఎన్ సి లలిత జ్ఞాపకార్థంగా మరియు వారి కుమారుడు కీ శే జై సాయి రాం భావన్ జయంతి సందర్భంగా పేదలకు అన్నదానం చేసిన దాతలు కె శ్రీనివాసరావు,కె సాయి చైతన్యలకు ధన్యవాదాలు తెలియజేశారు.శ్రీనివాసరావు తన భార్య ఎన్‌సి లలిత, కుమా రుడు జై సాయి రాం భావన్ కావడం, అలాగే సాయి చైతన్య కు అమ్మ లలిత, తమ్ముడు జై సాయి రాం లు కావడం చాలా బాధాకరం అని తెలిపారు. ఒకే ఇంట్లో ఇద్దరిని కోల్పోయి శోక సముద్రంలో ఉన్న వీరికి ఆ భగవంతుడు తోడుగా నిలిచి మనో ధైర్యాన్ని ఇవ్వాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తూ ఉన్నామని తెలిపారు.కీ శే ఎన్ సి లలిత, కీ శే జై సాయి రాం భావన్ ల పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతున్ని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తూ ఉన్నామని తెలిపారు.

వెల్లంపల్లి విజయలక్ష్మి కుటుంబ సభ్యులను పరామర్శించిన ప్రసన్న

విశాలాంధ్ర-బుచ్చిరెడ్డిపాలెం: బుచ్చిరెడ్డిపాలెం మండలం, దామరమడుగు గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు వెల్లంపల్లి సునీల్ మాత్ృ మూర్తి వెల్లంపల్లి విజయలక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మరణించారు. బుధవారం దామరమడుగు లోని వారి స్వగృహానికి వెళ్లి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రివైసీపీ రాష్ట్ర పిఎసి సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ మాజీ ఛైర్మన్,వైసీపీ జిల్లా పార్టీ అధికార ప్రతినిధి వీరి చలపతిరావు, బుచ్చిరెడ్డిపాలెం మండల పార్టీ అధ్యక్షులు చెర్లో సతీష్ రెడ్డి, వైసీపీ రైతు విభాగం జిల్లా కార్యదర్శి మన్యం నాగేంద్ర, కౌన్సిలర్లు యానది రెడ్డి,మోర్లభరత్ నాయకులు పాల్గొన్నారు.

కొత్త చెరువు తూము లీకేజ్ అరికట్టిన అధికారులు

విశాలాంధ్ర-వలేటివారిపాలెం : మండలంలోని అంక భూపాలపురంలో మొంతా తుఫాన్ ప్రభావంతో కొత్తచెరువు తూము వద్ద నీరు లీక్ అయ్యింది. దీంతోగ్రామస్తులు సమాచారం అందించడంతో వెంటనే సంబంధిత అధికారులు స్పందించారు. వీఆర్ఓ బి.రామయ్య, పంచాయతీ సెక్రటరీ గణేష్ వీఆర్ఏ కామినేని బ్రహ్మయ్య వెంటనే అప్రమత్తమై జెసిబి సాయంతో సమాచారం అందించిన వెంటనే ప్రోక్లైన్ సహాయంతో తూము వద్ద నీరు లీకు కాకుండా చేశారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు మోహన్ కుమార్, మంగి లాజర్, తాతిరెడ్డి వెంకట కొండారెడ్డి, గ్రామస్తులు పాల్గొని చెరువులో ఉన్న నీటి నిల్వను కాపాడేందుకు ఏర్పాట్లు చేశారు.

చెట్టును తొలగించిన అధికారులు.

విశాలాంధ్ర-కలువాయి: తుఫాను దృష్ట్యా కురుస్తున్న భారీ వర్షాలతో గతరాత్రి గాలి వానకు కలువాయి మండలంలోని,రాజుపాళెం సోమశిల రహదారి మధ్యలో కూలిన భారీ చెట్టు కూలిపోవడంతో గత రాత్రి నుండి వాహనాలు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.ఈ విషయం తెలుసుకున్న పోలీస్,ఆర్ అండ్ బి , పంచాయితీ, రెవిన్యూ అధికారులు ఘటన స్థలానికి చేరుకుని రోడ్డుకు అడ్డంగా పడిపోయిన చెట్టుని జె సి బి సహాయంతో తొలగించటంతో రాజుపాళెం సోమశిల మధ్య రాకపోకలు ఎదావిధిగా జరుగుతున్నాయి.

నెల్లూరులో దొంగల స్వైరవిహారం

విశాలాంధ్రబ్యూరోనెల్లూరు :పగటి పూట కాగితాలు ఎరుతున్న ట్లు తిరుగుతూ న్న మహిళ లు రాత్రి పూట ఆదివారాలు సాయంత్రం పూట జన సంచారం తగ్గి సమయం చూసి తాళ్లం వేసిన ఇళ్ల ను దోచేస్తున్నారు... ఇనుము స్టీల్ సామానులు దుకాణాలు పాత గోడౌన్లు ఉండే ప్రాంతాలలో ఎక్కువ గా ఈ దొంగలు జోరు దొంగతనాలు చేసి దోచుకెళ్ళు తున్నారు.ఇళ్ల కిటికీ లుగేట్లు కోసేస్తున్నారు.దొరికిన కాడికి దోచు కెళ్లుతున్నారు. ఇటీవల రాయజీ విధి తిప్ప రాజు వీదుల లో ఉన్న రెండు ఇళ్ల లో ను చోరీచేశారు. మొత్తం ఇనుము స్టీల్ సామానులు మోటార్లుదొంగలించరు .తాజాగా నిత్యం జనం తిరిగే చిన్న బజారు జై ఆంధ్ర మెడికల్స్ షాపు పక్కన పండ్లవ్యాపారుల ప్లాస్టిక్ క్రెట్ లనుదొంగతనం చేశారు.చిన్న బజారు లో వ్యాపారులు పెట్టిన క్రిడ్స్ ను ఎత్తుకెళ్లారు.... చిన్న బజారు పోలీస్ స్టేషన్ పరిధిలో ని కోటమిట్ట ఏ వీ ఆర్. కాలనీ వాకర్స్ రోడ్డు పోస్ట్ ఆఫీస్ సెంటర్. రాయజీ విధి తిప్ప రాజు వారి విధి లీలా మహల్ సెంటర్ల లో ఈ మధ్య ఏదో ఒక చోట ఏదో ఒక దొంగతనం జరుగుతూనే ఉంది.మరి ఎవరు ఈ దొంగలు పై ప్రాంతల లోని సిసి కెమెరాలను ఒక సారి పరిశీలిస్తే దొంగలు బయట పడుతారు.పగటి పూట రెక్కి చేస్తున్నారు కాగితాలు ఏరి వారి ల వస్తున్న వారిని విచారిస్తే కొంత మేరకు దొంగలు బయట పడుతారు... రాత్రి పూట గస్తీ పోలీస్లు అనుమానస్పద వ్యక్తులను తనిఖీలు చెయ్యాలి స్థానిక తారులు అన్ని పిస్తేకేసు లుపెట్టాలని ప్రజలుకోరుతున్నారు..

స్థానిక ట్యాంక్ బండ్‌ను పరిశీలించిన మేకపాటి

విశాలాంధ్ర-ఉదయగిరి :స్థానిక ట్యాంక్ బండ్ పర్యాటక కేంద్రం దుర్గం ను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి పరిశీలించారు బుధవారం స్థానికనకట్టపై రేఖలతో మాట్లాడుతూ దేవుడి దయతో పెను ప్రమాదం తప్పిందని అన్నారు అన్ని చెరువులు జలకల సంతరించు కొని కళకళలాడుతున్నాయన్నారు తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కొండ రాజగోపాల్ రెడ్డి మాజీ ఏఎంసీ ఛైర్మన్ అది అహ్మద్ దాసరపల్లి సర్పంచ్ సయ్యద్ గౌస్ మొహిదీన్ సీతారాంపురం మండల కన్వీనర్ చింతం రెడ్డి సుబ్బారెడ్డి వైఎస్ఆర్సిపి నాయకులు అక్కి భాస్కర్ రెడ్డి షంషీర్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులకు దుప్పట్లు పంపిణి

విశాలాంధ్ర -మనుబోలు : టిడిపి సోషల్ మీడియా కోఆర్డినేటర్ చిట్టిబాబు ఆధ్వర్యంలో మనుబోలు మండలం కాగితాలపూరులోని గిరిజన కుటుంబాలకు దుప్పట్లను అందజేశారు.ఎస్ఐ శివరాకేష్ కార్యక్రమం ముఖ్య అతిథిగా విచ్చేసి దుప్పట్లను అందజేశారు.దుప్పట్లు కార్యక్రమాన్ని చేపట్టిన చిట్టిబాబును ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ ప్రదీప్, ఆర్ ఐ అరుణ్ తేజ్, మండల సర్వేర్ అనురూపు, విఆర్ఓ రాకేష్, పంచాయతీ కార్యదర్శి చెంచమ్మ ,మహిళా పోలీస్ అనంతలక్ష్మి, ఏఎన్ఎం ప్రమీలమ్మ, టిడిపి నాయకులు శివుడు రాజా గౌడ్, సాని వెంకటరమణయ్య, పద్మనాభ రెడ్డి, మోపూరు ధనుంజ రెడ్డి, నరసింహనాయుడు, గోను సుబ్బయ్య, కోవూరు కృష్ణయ్య, మేకల తిరుపాలు, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

పొదలకూరులో పందులు సవారీ

విశాలాంధ్ర - పొదలకూరు : పట్టణంలోని పందులు సవారీలు చేస్తున్నాయి. స్థానిక వాణి నర్సింగ్ హెూమ్ సమీపంలోని కాలువ వద్ద, లింగంపల్లి గ్రామ మధ్యలో 3పందులు పిల్లలని చేసి, గ్రామంలోనే తిరుగుతూ అన్నీ ఇళ్లల్లోకి వెళ్తున్నాయి, ప్రజలు నిత్యం తిరిగే ప్రదేశాలలో అవి తిరుగుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. ఇప్పటికే పలుమార్లు వాటి యజమానులకు తెలియజేశారు. వాళ్ళు వచ్చి వారి పందులు సురక్షితంగా ఉన్నాయో లేదో చూసుకొని పోతున్నారు కానీ వాటిని తోలుకొని పోవడంలేదు. పంచాయతీ పాలకులు ,అధికారులు, నాయకులు స్పందించి పందుల బెడద లేకుండా గ్రామప్రజల సమస్యను పరిష్కార చేస్తారని, పొదలకూరు పంచాయతీ ప్రజలు కోరుకుంటున్నారు.

మాలేపాటికి నివాళులు అర్పించిన మహిళా కమిషన్ చైర్ పర్సన్

విశాలాంధ్ర-దగదర్తి : రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ బుధవారం మాలేపాటి రవీంద్ర నాయుడు, వారి కుటుంబ సభ్యుల్ని కలిసి పరామర్శించారు. ఇటీవల మృతి చెందిన ఆగ్రో ఇండస్ట్రీ కార్పొరేషన్ చైర్మన్ మాలేపాటి సుబ్బానాయుడు, యువ నేత మాలేపాటి భానుచందర్ చిత్రపటాలకు నివాళులు అర్పించి, శ్రద్ధాంజలి ఘటించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తుఫాన్ బాధితులకు చేయూత ఇచ్చిన టిడిపి, జనసేన నేతలు

విశాలాంధ్ర -మనుబోలు :మనుబోలు హైస్కూల్లో తుఫాన్ బాధితులకు అల్పాహార విందును టిడిపి నేత సాని వెంకట రమణయ్య మధ్యాహ్నం భోజనం వస తిని మనుబోలు జనసేన పార్టీ ఆధ్వ ర్యంలో పునరావాస కేంద్రంలో ఉన్న బాధితులకు, వైద్య సిబ్బందికి అలాగే పారిశుద్ధ్య కార్మికులకు బుధవారం భోజన సదుపాయం కల్పిం చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకుల ప్రసాద్, జాకీర్, మహేష్ టిడిపి జనసేన నేతలు పాల్గొన్నారు.

గిరిజనులకు నిత్యవసర సరుకులు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర-మనుబోలు : కాగితాలపూరులో టిడిపి నాయకులు ఆధ్వర్యంలో గిరిజనులకు దుప్పట్లు, నిత్యవసర సరుకులను మంగళవారం అందజేశారు.ఈ సందర్భంగా టిడిపి నాయకులు వెడిచర్ల వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ మూడు రోజులు తుఫాన్‌తో మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో గిరిజనులలో పనులు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు.ఈ కార్య క్రమంలో పంచాయితీ కార్యదర్శి చెంచమ్మ,టిడిపి నాయకులు వేమా కిరణ్ కుమార్, గోను దశయ్య, గుమ్మ దిలీప్, గోను సుబ్బయ్య, వెంకట కృష్ణయ్య, తిరుపాలు, మహిళా పోలీస్ అనంతలక్ష్మి, బిజెపి జిల్లా నాయకుడు బోలా శ్రీనివాసులు, మహిళా అనంతలక్ష్మి, వి ఏఏ తేజస్విని పాల్గొన్నారు.

తుపాన్ బాధితులకు ఎస్.ఈ.ఐ.ఎల్. ఎనర్జీ సహకారం

విశాలాంధ్ర-ముత్తుకూరు :మండలంలోని పైనాపురం పంచాయతీ పరిది, లోని చిన్న సంగం గిరిజనులకు మొంథా తుపాన్ పునరావాస కేంద్రం అయిన గ్రామ వైద్య కేంద్రం లో తుఫాను బాధిత కుటుం బాలకు తహసిల్దార్ జె.స్వప్న వినతి మేరకు ఎస్.ఈ.ఐ.ఎల్. ఎనర్జీ ఇండియా లిమిటెడ్ సిఎస్ఆర్‌లో భాగంగా ఉచిత ఆహార (రెండు రోజుల పాటు మూడు పూటల భోజనం) సరపరా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కంపనీ సిఎస్ఆర్ ప్రతినిధులు, గ్రామ సర్పంచ్ కావలి విజయ్ కుమార్ , స్థానిక అధికార పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కూలిన పొగాకు బ్యారన్..రూ.5లక్షలు ఆస్థి నష్టం

విశాలాంధ్ర-వలేటివారిపాలెం :మండలంలోని నలధలపూరులో మొందా తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు నలదలపూరు గ్రామానికి చెందిన బక్కమంతుల వెంకమ్మ పొగాకు బ్యారన్ నెంబర్ టీబి జీఆర్ నెంబర్-27 -035-373 అనే రైతుకు సంబంధించిన పొగాకు బ్యారెన్ భారీ వర్షాలకు కూలిపోయింది. రైతుకు రూ.5లక్షల ఆస్తి నష్టం జరిగిందని రైతు విలవిలలాడుతూ ఆవేదన వ్యక్తం చేశారు. కందుకూరు పొగాకు బోర్డు అధికారులు, ప్రభుత్వం అధికారులు స్పందించి తమకు జరిగిన నష్ట పరిహారం చెల్లించి తమను ఆదుకోవాలని కోరారు.

మొంధా తుఫాను వల్ల కూలిన కిరాణా షాపు : 50వేలు ఆస్థి నష్టం

విశాలాంధ్ర-వలేటివారిపాలెం :మండలంలోని చుండి పంచాయతీ లోని కాకర్ల పాలెంలో మొందా తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు కాకర్లపాలెంకు చెందిన ముతకని రామయ్యకిరాణా షాపు భారీ వర్షాలకు కూలిపోయింది. ఈ సందర్భంగా రూ.50వేల ఆస్తి నష్టం జరిగిందని రామయ్య ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం, అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తమను ఆదుకోవాలని కోరారు.

తుఫాను వేళ వెల్లివిరిసిన మానవత్వం- వీఎస్‌యూ వీసీ

విశాలాంధ్ర బ్యూరోనెల్లూరు: తుఫాను కారణంగా తీవ్ర మైన గాలులు, కుండపోత వర్షం కురుస్తున్న క్షణాల్లోనూ మానవతవిలువలను ముందుంచుతూ, విశ్వవిద్యాలయ వైస్-ఛాన్సలర్‌ఆచార్య అల్లం శ్రీనివాసరావు మంగళవారం అర్ధరాత్రి బయటకు వచ్చి నగర వీధుల్లో వణుకుతున్న నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణీ చేశారు. చలికి కొట్టు మిట్టాడుతున్న వారికి ఆప్యాయంగా ధైర్యం చెప్పి, స్వయంగా దుప్పట్లు అందజేయడం విశేషం. ఈ సేవా కార్యక్రమాన్ని వీఎస్‌యూ ఎన్‌ఎస్‌ఎస్ సెల్ 'హెల్ప్ ది నీడీ' బృందం సంయుక్తంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి చుక్కల పార్థసారధి (ఎన్‌ఎస్‌ఎస్ జాతీయ అవార్డు గ్రహీత, నెల్లూరు) సంకూరి ప్రవీణ్ రామ్ (టెక్సాస్, యూఎస్‌ఏ) ఉదారంగా అందించిన ఆర్థిక సహకారంతో 100 దుప్పట్లు సేకరించి వారికి పంపిణీచేశారు. ఈకార్యక్రమాన్ని దయ్ శంకర్ అల్లం ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ బి.వి. సుబ్బారెడ్డి ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సమన్వయం చేశారు. తుఫాన్ నడుమ కూడ వీఎస్‌యూ సమాజపట్ల తన బాధ్యతను నిలబెట్టుకున్న ఈ చర్య, "విద్యతో పాటు సేవా స్ఫూర్తి – ఇదే వీఎస్‌యూ వైఖరి" అని మరోసారి చాటిచెప్పింది.

గండిపాలెం జలాశయానికి భారీగా వరద నీరు : డిఈ చంద్రమౌళి

విశాలాంధ్ర-ఉదయగిరి : తుఫాను కారణంగా చెంచు రామయ్య గండిపాలెం జలాశయానికి వరద నీరు భారీగా చేరిందని జలవనురుల శాఖ డిఈ చంద్రమౌళి పేర్కొన్నారు. బుధవారం స్థానిక జలవనురుల శాఖ డిఈ కార్యాలయంలో విలేకరులతో గండిపాలెం జలాశయానికి 3550 క్యూసెక్కుల వరద నీరు వస్తుందని అన్నారు గత రెండు రోజుల క్రితం 2 అడుగుల నీరు జలాశయంలో ఉందని, ప్రస్తుతం 17 అడుగులకి చేరిందని ఆయన తెలిపారు. జలాశయం నీటి నిలువ సామర్థ్యం 1.88 టీఎంసీలు కాగా ప్రస్తుతం 0. 6 6 నీరు చేరిందని తెలిపారు 35 అడుగులు గాను 17 అడుగులు నీరు ఉందని తెలిపారు సబ్ డివిజన్ పరిధిలోని ఉదయగిరి సీతారాంపురం మండలాల్లో 66 చెరువులు ఉన్నాయని తెలిపారు ఉదయగిరి 41 సీతారాంపురం 25 చెరువులు ఉన్నాయి. ఐదు చెరువులు మినహాయిస్తే మిగతా చెరువులలో దాదాపుగా 90 శాతం నీరు చేరిందన్నారు. వర్షపు నీటితో నిండిన చెరువుల వద్దకు గండిపాలెం జలాశయం వద్దకు యువకులు చిన్నారులు వెళ్ళరాదని ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఈలు సురేష్ వేణు పాల్గొన్నారు.

పల్లం రెడ్డిని పరామర్శించిన కాకాణి

విశాలాంధ్ర - ముత్తుకూరు : మండలంలోని పొట్టెంపాడు మాజీ సర్పంచ్ పల్లం రెడ్డి జనార్దన్ రెడ్డి భార్య పల్లం రెడ్డి విజితా రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఆమె పెద్దకర్మ బుధవారం కొట్టెంపాడులోని ఆమె నివాసం వద్ద జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన వైసిపి జిల్లా అధ్యక్షులు, మాజీ సర్వేపల్లి ఎమ్మెల్యే కాకాని గోవర్ధన్ రెడ్డి ఈ కార్యక్రమానికి విచ్చేసి విజితా రెడ్డి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. పల్లం రెడ్డి జనార్దన్ రెడ్డిని ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు నెల్లూరు శివప్రసాద్, జడ్పిటిసి సభ్యులు బందెల వెంకటరమణయ్య, ఈపూరు కోటారెడ్డి, అగ్ని, బషీర్, సుధీర్, ఈదురు శ్రీనివాసుల రెడ్డి, అశోక్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నీట మునిగిన సంగమేశ్వర ఆలయం

విశాలాంధ్ర -మనుబోలు : మండలంలోని బద్వేల్ క్రాస్ రోడ్డు సమీపంలో ఉన్న సంగమేశ్వరి ఆలయం ముంథా తుఫాన్ కారణంగా నీటి మునిగింది. మనుబోలు గ్రామ పంచాయతీ పరిధిలోని బద్దెవోలు రోడ్డు సమీపంలో వెలసి ఉన్న శ్రీ కామాక్షి సమేత సంగమేశ్వర స్వామి ఆలయంలో స్వామి పాదాల చెంతకుగంగమ్మ చేరడంతో అర్చకులు ఫణీంద్ర శర్మ స్వామి అమ్మ వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఫణింద్ర శర్మ మాట్లాడుతూ తమ పూర్వికులు చెప్పిన ప్రకారం సాక్షాత్తు పరశురామమహర్షి చే నిర్మించబడింది. ఈ ఆలయం కండలేరు నది పరివాహక ప్రాంతంలో ఉండడం కార్తీక మాసంలో కండలేరు నది ప్రవాహం నీళ్లు ఆలయంలోని శివలింగం వద్దకు చేరుకుంటుందని దీంతో స్వయంగా ఆ గంగమ్మ తల్లి స్వామివారికి అభిషేకం చేసినట్లుగా భక్తుల నమ్మకమని తెలిపారు. ఆలయంలో తూర్పు ద్వారం గుండా వచ్చి స్వామివారిని దర్శించుకుని దక్షిణ ద్వారం గుండా బయటకు వెళితే సకల పాపాలు తొలగి మంచి జరుగుతుందని తెలిపారు. అందుకనే సకల పాప హరణం శ్రీ కామాక్షి సమేత సంగమేశ్వర స్వామి దర్శనం గా భక్తుల విశ్వాసం అని తెలిపారు.

మొంథా తుఫాన్ బాధితులను వెంటనే ఆదుకోవాలి
దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి

విశాలాంధ్ర-కావలి : మొంథా తుఫాన్ బాధితులను వెంటనే ఆదుకోవాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి పేర్కొన్నారు. బుధవారం ఆర్డీఓ కార్యాలయం వద్ద నిరసన తెలియజేసి ఆర్డిఓకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో మెంత తుఫాన్ కు గురై తీర ప్రాంత గ్రామాలలోని యానాది కాలనీలో తదితర కాలనీలు కొన్ని దళిత వాడలు వారం నుండి ఇల్లు నీట మునిగి ఉన్నాయని పేర్కొన్నారు ప్రజలు ఆహారం లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారుప్రభుత్వ నిర్లక్ష్యం, ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడం ఎన్నికల అప్పుడు బడుగు వర్గాలు గుర్తు ఉండటం జరుగుతుందని తెలియజేశారు బోగోలు మండలం రామస్వామి పాలెం యానాది కాలనీ అంబేద్కర్ నగర్ కొండ బిట్రగుంట యానాది కాలనీ అల్లూరులోని వుడ్ హౌస్ పేట ఇస్తపల్లి దళితవాడ బిఎంఆర్ యానాది కాలనీ ఇందుకూరుపేట కాలనీలో మరియు కావలి మండల తీర ప్రాంత యానాది కాలనీలో నీటమునికి ఆహారం తయారు చేసుకోలేని పరిస్థితుల్లో ఉన్నారని తెలియజేశారు. 15 రోజుల నుండి వర్షం ఆగకుండా పడుతుందని తెలియజేశారు ప్రజా ప్రతినిధులు నష్టపరిహారం అంచనా వేసి ప్రతి కుటుంబానికి 25 కేజీల బియ్యం నిత్యవసర వస్తువులు, రూ.10 వేలు ఇవ్వాలని తెలియజేశారు. నీరు పోయేందుకు చర్యలు తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో యానాది సంఘం జిల్లా అధ్యక్షులు బాపట్ల సత్యవతమ్మ వాసు పోట్లూరు దీప్తి పాల్గొన్నారు.

ముంపు ప్రాంతాలను పరిశీలించిన సిపిఐ నేత సురేష్ బాబు

విశాలాంధ్ర-కందుకూరు: ప్రస్తుతం. తుఫాను ప్రభావం వల్ల కురుస్తున్న వర్షాలకు కందుకూరు పట్టణ శివారు ప్రాంతాలు జలమలమైనాయి. ఈ సందర్భంగా కందుకూరు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు బుధవారం ఆయా ప్రాంతాలను పరిశీలించారు. వారు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తుఫాను ప్రభావం వలన ఉప్పు చెరువు ప్రాంతంలో ఉప్పు చెరువులోని నీరు ఇళ్లల్లోకి రావడంతో కొంతమందిని అధికారులు పునరావాస కేంద్రాలను తరలించామన్నారు. ఆస్తి నష్టాన్ని సైతం ఇచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఉప్పు చెరువు ప్రాంతంలో నివసిస్తున్న అనేకమంది వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారని వారిని అధికారులు గుర్తించి సరైన వసతులు కల్పించాలని ఆయన కోరారు. ఆయన వెంట ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి వై.ఆనంద మోహన్ ఉన్నారు.

వర్షాలకు దెబ్బతిన్న చేనేత కార్మికులను ఆదుకోవాలి

విశాలాంధ్ర - పొదలకూరు : మండలంలో గత రెండు వారాలుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న చేనేత కార్మికులను ఆదుకోవాలని చేనేత సంఘం నాయకులు బుధవారం ఓ ప్రకటనలో కోరారు. కురుస్తున్న వర్షాలకు మండలం లోని తోడేరు వీవర్స్ కాలనీలో పలువురు చేనేత కార్మికుల మగ్గం గుంటల్లో కి నీరు ఎక్కువగా వచ్చి చేరిందని పేర్కొన్నారు. దీని కారణంగా చేనేత కార్మికులు జీవనోపాధిని కోల్పోయారని, మరో రెండు వారాల దాకా మగ్గం లోనికి దిగేదానికి వీలు లేకుండా పోయిందన్నారు. మగ్గం మీద ఉన్న పడుగు మెత్తగా అయిపోయి చీర తయారు చేసే దానికి వీలు లేకుండా పోయిందన్నారు. ఈ సందర్భంగా సర్వేపల్లి వైఎస్సార్సీపీ చేనేత విభాగం అధ్యక్షులు పముజుల శంకరయ్య చేనేత కార్మికుల్ని కలిసి మగ్గాలను పరిశీలించారు. కూటమి ప్రభుత్వం తక్షణమే నేతన్నలకు 15 వేల రూపాయల సహాయం అందించి వారి కుటుంబాలను ఆదుకోవాలన్నారు. అలాగే చేనేత కార్మికులకు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

తుఫాను వెళ్ళిపోయింది.. ఇళ్లకు వెళ్ళండి

విశాలాంధ్ర-ముత్తుకూరు : తుఫాను తీవ్రత తగ్గిపోయిందని, పునరావాసానికి తుఫాను కారణంగా వచ్చిన వారంతా తిరిగి తమ ఇళ్లకు వెళ్లిపోవాలని తాసిల్దార్ స్వప్న, ఎంపీడీవో నాగమణిలు తెలిపారు. మంగళవారం రాత్రి తుఫాన్ తీరం నరసరావుపేట వద్ద తీరం దాటడంతో జిల్లాలో వర్షాలు ఆగిపోయాయి. దీంతో బుధవారం ఉదయాన్నే మండలంలో తుఫాను కారణంగా ఏర్పాటు చేసిన పునరవాస కేంద్రాలకు వెళ్లి అక్కడ వాడినందర్నీ తిరిగి తమ సొంత ఇళ్లకు వెళ్లాలని సూచించారు. వారి ఫోటోలను ,వారి ఆధార్ కార్డులను, బ్యాంక్ అకౌంట్ లను కూడా తమకు ఇవ్వాలన్నారు. ప్రతి ఒక్కరు పునరావాసం నుంచి ఇంటికి వెళ్లి తమకు ఆధార్ కార్డు బ్యాంక్ అకౌంట్ నెంబర్లు ఇవ్వాలని ఆమె సూచించారు. పైనాపురం చిన్న గిరిజన కాలనీ బకిహం కెనాల్ కు పక్కనే ఉండడంతో ఇంకా నీటిలోనే ఉందని కావున వారి పునరావాస కేంద్రాన్ని బుధవారం కూడా ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. తాళ్లపూడి పునరావస్ కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు శ్రీనివాసులు రెడ్డి, దువ్వూరు కృష్ణయ్య, పరశురాం, తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల కాలనీ నీట మునక..కరెంటు లేక ఇబ్బందులు

విశాలాంధ్ర-కావలి : వర్షపు నీటి తోటి నిండిపోయి ఇళ్లల్లోకి నీరు వచ్చి కొన్ని ఇల్లు కాపురం చేసుకొనుటకు ఇబ్బందిగా ఉన్నది ప్రతి సంవత్సరము ఇదే విధంగా జరుగుతున్నది కొంచెం మట్టి వేసి బజార్లు బాగు చేయట్లేదు కొంతవరకే మట్టి వేసి లేదా గ్రావెల్ వేసి రోడ్లు వేసినట్లయితే ఈ దుస్థితి ఉండేది కాదు విద్యుత్ లేక లేక ఇబ్బంది పడుతున్నాము విద్యుత్తు స్తంభాలను కూడా వేయాలని అదేవిధంగా కాలనీలో ఒక ట్రాన్స్ఫారం పెట్టాలని కోరుకుంటున్నాము విద్యుత్తు లేక రోడ్డు లేక కట్టుకున్న వీళ్ళలో జారి లేకపోతున్నాము ఇంకా కొన్ని కట్టుకోలేకపోతున్నాము కనుక అన్ని సౌకర్యములు ఉన్నట్లయితే ప్రభుత్వము మిగిలిన వారికి కూడా ఇల్లు సాంక్షన్ చేసినట్లయితే అందరూ ఇల్లు కట్టుకుంటారు ఈ విషయాన్ని అధికారులు గ్రహించవలసిందిగా కోరుచున్నాను అదేవిధంగా ఎమ్మెల్యే కి కూడా మేము విన్నపం చేయుచున్నాము మాకు త్వరగా విద్యుత్ సౌకర్యము రోడ్డు సౌకర్యం లో కల్పించవలసిందిగా కోరుచున్నాము వికలాంగుల బళ్ళు వెళుతున్నప్పుడు రైలు కట్టకట్ట నుంచి పటమర వైపు మా కాలనీకి వచ్చునంతవరకు విపరీతమైన గుంటలు ఈ గుంటల వల్ల మా ఎలక్ట్రానిక్ రైస్ సైకిల్లో పడి చాలాసార్లు మాకు దెబ్బలు కూడా తిన్నామన్నారు.

నాలుగు గ్రామాలకు రాకపోకలు బంద్
గ్రామాలను పరిశీలించిన జనసేన నాయకులు

విశాలాంధ్ర-కలువాయి: మండలం లోని చిన్న గోపవరం, కేసీ గోపవరం పెద్ద గోపవరం, కాలేపాలెం గ్రామాలకు మొంథా తుఫాన్ ప్రభావంతో రాకపోకలు స్తంభించాయి. చిన్నపాటి వానలకు సైతం నల్ల వాగు పొంగి నాలుగు గ్రామాలకు రాకపోకలుకు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నామన్నారు. గత పాలకులు దృష్టికి ఈ సమస్యను తీసుకువెళ్లిన ఎటువంటి స్పందన లేదని గ్రామస్తులు వాపోయారు. మొంథా తుఫాన్ ప్రభావంతో నల్లవాగు సమీపంలో ఉన్న హరిజన ,గిరిజన కాలనీ వాసులు రాత్రంతా బిక్కుబిక్కుమంటూ గడపాల్సిన పరిస్థితి వచ్చిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం సరైన రీతుల స్పందించిన తీరుకు గ్రామస్తులు హర్షణ వ్యక్తం చేశారు. రాత్రంతా తమకి తోడుగా ఉన్నందుకు నేతలకు, అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. నాలుగు గ్రామాల ప్రజలు తమకు శాశ్వత పరిష్కారం చూపాలని డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ కోరారు, తమకు వీలైనంత త్వరగా వంతెన నిర్మాణం చేపడితే ప్రశాంతంగా జీవిస్తామని తెలియజేశారు. నల్లవాగు పొంగడంతో గ్రామస్తులు వాహనాలు తీవ్రంగా దెబ్బతింటున్నాయని తెలియజేశారు. ఇన్నాళ్లుగా ఈ సమస్యను ఎవరు పట్టించుకోకపోవడం, జనసేన పార్టీ తమ సమస్యను గుర్తించినందుకు పవన్ కళ్యాణ్ గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు పెరంకొండ. మనోహర్ సీనియర్ నాయకులు నరేష్, రామ్ కిషోర్,జనసైనికులు గణేష్,

శివ, విష్ణు, మహేంద్ర, అజయ్, వినోద్, చిన్న రాయుడు ,కొండయ్య, దావూద్ భాష, జయంత్, పాల్గొన్నారు.